# ‘ఓటరు జాబితాలో డబుల్ ఓటర్లను తొలగించాలి’

**ఖమ్మం-నవభూమి :** ఇటీవల విడుదల చేసిన స్థానిక సంస్థలకు సంబంధించి ఓటరు జాబితాలో ఉన్నటువంటి డబుల్ ఓటర్లను తొలగించాలని ఆయా రాజకీయ పార్టీల నాయకులు అన్నారు. శనివారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ ఎంపీడీఓ శ్రీదేవి తన కార్యాలయంలో కార్యాలయ పర్యవేక్షకురాలు పద్మావతితో కలిసి ఆయా రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలను తెలియజేయాలని ఎంపీడీఓ కోరారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు స్పందిస్తూ.. పలు గ్రామాల్లో ఒకే పేరుతో డబుల్ ఓట్లు ఉన్నందున జాబితాను సవరించాలన్నారు. అదేవిధంగా చనిపోయిన ఓటర్లను సైతం తొలగించాలన్నారు.




## లక్ష్మీదేవిపల్లిలో ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల ముసాయిదా జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకుల నుంచి అధికారులు అభ్యంతరాలు స్వీకరించారు. శనివారం ఎంపీడీఓ టి.అంకుబాబు, ఎంపీఓ శ్రీనివాస రావు మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా, మరియు పోలింగ్ స్టేషన్ల ముసాయిదాపై సమావేశంలో చర్చించారు. పోలింగ్ బూత్‌లు, వార్డుల వారీగా ఓటర్ల ముసాయిదా జాబితాను వివరించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా తెలుపాలని కోరారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ గౌస్, ఎండీ హస్మర్ ఖాన్, సీపీఐ నుండి లక్ష్మీపతి, సీపీఎం నుండి కోబాల్, బీఆర్ఎస్ నుండి కొట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



నవభూమి

జిల్లా అనుబంధం

31 ఆగస్టు,2025 ఆదివారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# 356 మంది ఎన్ సిడబ్ల్యూఏ ఉద్యోగులకు పదోన్నతి

■ క్యాడర్ స్కీం పదోన్నతి పత్రాల అందజేత

**కొత్తగూడెం ఆగస్టు 30 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థలో ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు మూడు పద్ధతులలో పదోన్నతులు లభిస్తాయి. వాటిలో 1. ఖాళీలు భర్తీచేసినప్పుడు. 2. సర్వీస్ లింక్డ్ పదోన్నతులు. 3. క్యాడర్ స్కీమ్ పథకాల కింద. ఈ విధానాల ప్రకారం ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు వారి అర్హత ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్ 1వ తేదీ నాడే అందవలసిన క్యాడర్ స్కీం పదోన్నతి పత్రాలను ఎలాంటి జాప్యం లేకుండా గడువుతేది నాడే అందజేయాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు ఎటువంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువు తేదీ నాడే అనగా 01.09.2025, సోమవారం నాడు సంస్థ వ్యాప్తముగా అర్హతగల 356 మంది ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు పదోన్నతి పత్రాలు అందజేయబడునని జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఏరియాల వారీగా పదోన్నతి పత్రాలు పొందే ఎన్సిడబల్యూఏ ఉద్యోగుల సంఖ్య ఈ విధంగా ఉంది. కార్పొరేట్: 31, కొత్తగూడెం ఏరియా: 35, ఇల్లందు ఏరియా: 13,



సింగరేణి చైర్మన్, ఎం. డి ఎన్.బలరాం

వ ం ణ ం గ ా ర ం ఏరియా: 26, ఆర్‌జి-1 ఏరియా: 26, ఆర్‌జి-2 ఏరియా: 41, ఆర్‌జి-3 ఏరియా: 16, భూపాలపల్లి ఏరియా : 42, శ్రీరాంపుర్ ఏరియా : 68, మందమర్రి ఏరియా: 40, బెల్లంపల్లి ఏరియా: 11, ఎస్‌టిపిపి: 7, మొత్తం: 356.



# గుండాల గురుకులంలో విషాదం

■ నిమజ్జనంలో ఒకరు మృతి - ఉద్రిక్తత

**గుండాల ఆగస్టు 30 నవభూమి:** గుండాల గిరిజన గురుకుల పాఠశాలలో శనివారం వినాయక నిమజ్జనం సందర్భంగా అక్కడి వర్కర్ బానోతు మోహన్ మల్లన్న వాగులో ప్రమాదవశాత్తు జారి పడి మృతి చెందాడు. ఫలితంగా గురుకులంలో ఉద్రిక్తంగా మారిన పరిస్థితి. మృతదేహాన్ని గురుకులానికి తరలించిన సహచరులు. సంఘటన సమాచారం అందుకొని గురుకులానికి ప్రజలు భారీ చేరుకుంటున్నారు.మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన ఖమ్మం జిల్లా సింగరేణి (కారేపల్లి) మండలంలో శనివారం చోటుచేసుకుంది.



## మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

**కారేపల్లి-నవభూమి:** ఉరి వేసుకుని యువకుడు ఆత్మ హత్య చేసుకున్నాడు. ఈ సంఘటన ఖమ్మం జిల్లా సింగ ాంణి (కారేపల్లి) మండలంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ (రామలింగాపురం) గ్రామానికి చెందిన షేక్ గోర్ పాషా (30)కి తల్లాడ మండలం కల కోడిమ గ్రామానికి చెందిన అనూషతో నాలుగేళ్ల కిందట వివాహమైంది. వీరికి 15 నెలల బాబు ఉన్నాడు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు ఏర్పడ డంతో అనూష పుట్టింటికి వెళ్లింది. దీంతో మానసికం గా ఆవేదనకు గురైన గోర్ పాషా శనివారం తెల్లవారుజామున వంటింట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి జానీమియా ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ బైరు గోపి కేసు నమోదు చేశారు.



# ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న రెవిన్యూ అధికారులు

**గుండాల ఆగస్టు 30 నవభూమి:** ఇందిరమ్మ గృహాలు పేరుతో ప్రభుత్వ భూములును గిరిజనేతరులకు దోచి పెడుతున్నా తహసీల్దార్ శీర్షిక నవభూమి దినపత్రిక లో ఈ నెల 27వ తేదిన వచ్చింది. దీనితో వెంటనే స్పందించిన రెవిన్యూ అధికారులు సిబ్బంది, తహసీల్దార్ సంఘటన స్థలానికి వెళ్లి చూశారు. గుండాల మండలంలో కుమ్మరి కుంట శిఖం భూములును చట్ట వ్యతిరేకంగా ఆక్రమించుకొని కొంతమంది మంది గిరిజనేతరులు, వ్యాపారస్తులు ఇందిరమ్మ ఇల్లు కడుతున్న ప్రభుత్వ భూమిని రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ స్థలంలో వేసిన చెక్క మేకులను తీసి వేశారు. ప్రభుత్వ భూములును, చెరువు, కుంటలు శిఖం భూములును ఎవరైనా ఆక్రమించి గృహాలు నిర్మిస్తే చట్ట రీత్యా చర్యలు



తీసుకుంటామని రెవిన్యూ అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ భూమిని రెవిన్యూ అధికారులు స్వాదీనం చేసుకోవడంతో ప్రజలు ప్రజాప్రతినిధులు ఆదివాసీ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## ఎస్బిఐ తల్లాడ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరగాళ్ల అవగాహన సదస్సు




**తల్లాడ, నవభూమి, ఆగస్టు 30:** తల్లాడ గ్రామంలో ఎస్బిఐ ఆధ్వర్యంలో సైబర్ నేర్గాల అవగాహన కార్యక్రమం స్టేజి షో మ్యాజిక్ షో ద్వారా ప్రజలకు సైబర్ నేరగాల నుండి మన ఎకౌంటు లోని డబ్బులను ఏ విధంగా కాపాడుకోవాలో మ్యాజిక్ షో ద్వారా ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా వివరించడం జరిగింది. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఎలా అప్రమత్తంగా ఉండాలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఏం ఫణి కుమార్, ఎస్బిఐ బ్యాంక్ సిబ్బంది. బ్యాంకు కస్టమర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## గురుకుల పాఠశాలలో ఘనంగా గణేశుని నిమజ్జనం



**గుండాల ఆగస్టు 30 నవభూమి:** గుండాల గురుకుల పాఠశాలలో స్కూల్ గణేషుడు మూడు రోజులు ప్రత్యేక పూజలు అందించి శనివారం నిమజ్జనం చేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్ టీచర్స్ సమ్మక్షంలో మండల కేంద్రంలో భారీ ఊరేగింపు చేసి మల్లన్న వాగులో నిమజ్జనం చేశారు. వెళ్లి రావయ్యా మళ్లీ రావయ్యా అంటూ కేరింతల పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు

## యూరియా కొరతతో పంటలు నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి




**గార్ల, నవభూమి, ఆగస్టు 30:** యూరియా కొరత కారణంగా పంటలు నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గార్ల మంగపతిరావు భవనం లో శనివారం జరిగిన హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో గత వారం రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో వేరుశనగ, మొక్కజొన్న, వరి, కంది తదితర పంటలకు యూరియా అవసరం ఏర్పడిందని తెలిపారు.పంటలకు సరిపడా యూరియా ను రైతులకు పంపిణీ చేయకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని జిల్లా అధికారులు యూరియా కోరత లేదని చెప్పుతున్న యూరియా అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు వేసిన పంటలు అదును మీదకు వచ్చాయని ఈ సమయంలో పంటలకు యూరియా అవసరమని జిల్లా, మండల అధికారులు దృష్టి సారించి మండలానికి సరిపడా యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల నాయకులు అంబటి వీరాస్వామి, యూ.మల్లయ్య, వి.ఇస్తారి,సర్వర్, డి.ప్రవీణ్, అయా శాఖ ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియాను అందించలేని ఈ ప్రభుత్వాలు

- జీడీపీని ఎట్లా అభివృద్ధి చేస్తాయి
- న్యూడెమోక్రసీ డిమాండ్





**గుండాల ఆగస్టు 30 నవభూమి:** రాత్రింబవళ్లు కష్టపడి రక్తం మొత్తం ధారబోసి యావత్ ప్రపంచానికి అన్నం పెట్టే రైతుకు యూరియా అందించలేని ఈ ప్రభుత్వాలు దేశ జీడీపీని ఎలా సాధిస్తాయో ప్రజలకు వెల్లడించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గౌని ఐలయ్య, అవునూరి మధు లు యూరియా రైతంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై గుండాల మండలంలో జరిగిన సదస్సు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుండాల మండల కార్యదర్శి కామ్రేడ్ అరెం నరేష్ అధ్యక్షతన జరిగింది. వారు మాట్లాడుతూ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ సీజన్ మొదలైనది. కాని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదని ప్రకటించి తెలంగాణ అభివృద్ధిలో ఉందని లక్షల కోట్ల జిడిపి సాధిస్తామని చెప్పినటువంటి ఈ పాలకవర్గాలు యూరియా అని అందించలేని ప్రభుత్వాలు జీడీపీ అభివృద్ధిని ఎలా సాధిస్తాయని వారి పాలకొలను ప్రశ్నించారు? 79 ఏళ్ల స్వతంత్ర భారతంలో అన్నపూర్ణ దేశంగా రైతే రాజుగా చెప్పుకునే దేశంలో రాష్ట్రంలో యూరియా అందించలేకపోవడం సిగ్గుచేటుగా భావించాలని వారు అన్నారు. యూరియా కొరత వలన రైతులు నిద్ర హోరాలు మాని తిండి తిప్పలు బంద్ చేసి సొసైటీల దగ్గరే లైన్ లో నిలబడి అక్కడే ఉంటున్నారని అర్ధరాత్రి దాకా ఉన్న ఒక బస్తా యూరియా దొరికే పరిస్థితి లేదని వారన్నారు. ఈ సీజన్లో రైతులకు సరైన సమయంలో అందించలేని యూరియా ఇంకెప్పుడు ఈ ప్రభుత్వాలు అందిస్తాయని వారు అన్నారు.యూరియా కొరతతో ఆహార ధాన్యాలు దిగుబడి భారీగా తగ్గుతుంది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో బజారున పడ్డ రైతన్నకి న్యాయం చేయాలని యూరియాను సబ్సిడీల ద్వారా ప్రభుత్వ నిర్మించిన అగ్రోస్ లా ద్వారా యూరియా ని అందించాలని వారు తెలిపారు. రైతులకు వేసిన పంటలకు గిట్టుబాటు ధర ఇస్తామని హామీని కల్పించాలని వ్యవసాయం చేసే రైతులని ప్రభుత్వానికి ప్రోత్సహించాలని ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణాలు ఇవ్వాలని సబ్సిడీల ద్వారా వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా గిట్టుబాటు ధరలు పెంచాలని వారన్నారు.అలాగే రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయాలని వారు అన్నారు గిట్టుబాటు ధర కల్పించాలని అలాగే పెన్షన్లు ఎలాంటి విధివిధానాలు లేకుండా వర్తింపజేయాలని ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారందరికీ ఇవ్వాలని రేషన్ కార్డుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇవ్వాలని వారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం న్యూడెమోక్రసీ నిరంతరం పోరాడుతుందని న్యూడెమోక్రసీ నిర్వహించే పోరాటాలలో పాల్గొనాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ సారంగపాణి, జె సీతారామయ్య, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కోరం సీతారాములు, పూనెం రంగయ్య, బచ్చలి సారయ్య, పర్షిక రవి, డివిజన్ నాయకులు యాసారపు వెంకన్న, ఆటికం శేఖర్, ఈసం కృష్ణ, గడ్డం లాలయ్య, మానాల ఉపేందర్, లాలు, మల్లేష్, మల్లన్న, పెంటన్న, పూనెం నరసన్న, తాటి చంద్రమ్మ, లక్ష్మీ, కల్తీ నరసింహారావు, సుందర్ రావు, పొట్టెన్న, బుచ్చన్న, చిరంజీవి, లాజర్, ఇర్ప రాజేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిమయంగా కోయగూడెం ఆశ్రమ పాఠశాల

- కట్టెల పొయ్యిల వాడకం, గ్యాస్ బండల పేరుతో బిల్లులు
- రెగ్యులర్ వర్కర్ల స్థానంలో కూలి వర్కర్లు
- అపరిశుభ్రంగా మరుగుదొడ్లు
- వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి
- ఆశ్రమ పాఠశాలను సందర్శించిన విద్యార్థి పోరుబాట యాత్ర బృందం







**టేకులపల్లి ఆగస్టు 30 నవభూమి ప్రతినిధి:** కోయగూడెం ఆశ్రమ పాఠశాల అవినీతి మయంగా మారిందని, విద్యార్థుల బాగోగులను ఏమాత్రం పట్టించుకోవడంలేదని, పాఠశాల వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు మునిగెల శివ, ప్రశాంత్, బి.సాయికుమార్ లు డిమాండ్ చేశారు. పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యార్థి పోరుబాట యాత్ర బృందం శనివారం కోయగూడెం ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. సందర్భంగా ఆశ్రమ పాఠశాలలోని మరుగుదొడ్లు, వంట పాత్రలు, మంచినీటి ట్యాంకులు, విద్యార్థులు పడుకునే డార్మెంట్లు, డైనింగ్ హాల్, పాఠశాల ఆవరణాన్ని పరిశీలించారు. మరుగుదొడ్లు దుర్వాసన వస్తున్నాయని, మరుగుదొడ్లలో బల్బులు చనిపోయి అపరిశుభ్రంగా ఉన్నాయని తెలిపారు. వంటలు చేసేందుకు కట్టెలు ఉపయోగించి, గ్యాస్ బండలు వాడినట్లుగా దొంగ బిల్లులు పెట్టుకుంటున్నారని, కాలిన కట్టెల నుండి వచ్చిన బొగ్గులను అమ్ముకుంటున్నారని, రెగ్యులర్ వర్కర్ల స్థానంలో కూలీలను ఏర్పాటు చేసి, వర్కర్ల నుండి కూలీల నుండి కమిషన్ లు తీసుకుంటున్నట్లుగా ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెనూ పాటించడంలో అవకతవకలు ఉన్నట్లుగా తెలిపారు. మరుగుదొడ్లను కనీసం యాసిడితో కడగకుండా అలాగే ఉంచడంతో వచ్చే వాసనతో విద్యార్థులకు తీవ్రంగా ఇబ్బంది అవుతుందని అన్నారు. వంట రూమ్ లో డైనింగ్ హాల్లో శుభ్రత పాటించడం లేదని తెలిపారు. పాఠశాల భవనానికి కరెంట్ సప్లై మీటర్ల వద్ద వర్షం కురిసి షార్ట్ సర్క్యూట్ అవుతుందని, తడవకుండా మీటర్ల వద్ద ఏమాత్రం జాగ్రత్త తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉంచారని, విద్యార్థులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని, కానీ వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడడమేనని వారు అన్నారు. ఇప్పటికైనా వార్డెన్ నిర్లక్ష్యంపై అధికారులు పరిశీలన చేసి, వార్డెన్ నిర్లక్ష్యంపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు విద్యార్థి పోరాట యాత్ర బృందం నాయకులు రామ్ చరణ్, అబ్దుల్ గని, విష్ణువర్ధన్, జార్జ్, శ్రావణి, సంధ్య పాల్గొన్నారు.

## తల్లాడ ప్రధాన కూడలిలో యమపురికి దారితీసిన పెద్దగుంట





**తల్లాడ, నవభూమి, ఆగష్టు 30:** తల్లాడ ప్రధాన రింగ్ రోడ్డు సెంటర్ నందు సత్తుపల్లి, ఖమ్మం, భద్రాచలం, వెళ్ళు వాహనాలకు కూడలిగా ఉన్న ప్రాంతంలో మోకాల్లోతు గుంట ఏర్పడింది దాని గురించి పంచాయతీ వారు ఎన్నిసార్లు రిపేర్లు చేసినా సాధ్యం కావడం లేదు. ఈ వర్షాలకి ఆ గుంట చాలా లోతు ఏర్పడింది. కావున దానికి సంబంధించిన ఆర్ అండ్ బి అధికారులు దీనిపై ప్రత్యేకమైన దృష్టి ఉంచి ఆ గుంటను పూడ్చే విధంగా అదేవిధంగా భద్రాచలం పోయే రోడ్డు సైడు రోడ్డు డౌన్ ఉంటానా ఎక్కడ వర్షం కురిసిన అక్కడికి వచ్చి నీరు చేరుతుంది ఇది ఒక చిన్నపాటి చెరువును తలపిస్తుంది. ప్రజలకి ఈ గుంట మలుపు కాబట్టి ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది కావున అధికారులు ఆ గుంటను పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలి: హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ ఫౌండర్ బొడ్డపాటి దాసు





**తల్లాడ, నవభూమి, ఆగష్టు 30:** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ ఫౌండర్ బొడ్డపాటి దాసు. హ్యూమన్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ తెల్లూరి చిన్న యేసు కుమార్తె తేజశ్రీ పుట్టినరోజు సందర్భంగా ముఖ్యఅతిథిగా తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ విచ్చేసి 20 మందికి వృద్ధులకు, వికలాంగులకు, నిరుపేదలకు దుప్పట్లు వితరణ చేశారు. 22 సంవత్సరాలుగా తేజశ్రీ పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మోదుగు జయరాజు, గౌరవ అధ్యక్షులు ఎండి ముస్తఫా, గౌరవ సలహాదారు, మునుకూరు అప్పిరెడ్డి, హ్యూమన్ రైట్స్ నేషనల్ ఉమెన్స్ వింగ్ యనమల రుక్మిణి, తెల్లూరి నాగమణి, భాను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తుమ్మల మంత్రి పదవికి రాజీనామా చేయాలి

- రైతులకు యూరియా అందించడంలో విఫలం
- రైతు గోస పట్టని తెలంగాణ ప్రభుత్వం
- సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధారావత్ సురేష్



**టేకులపల్లి ఆగస్టు 30 నవభూమి ప్రతినిధి:** రైతులు యూరియా కోసం అరిగోశ పడుతున్నారని, అయినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని, రైతులకు యూరియా సకాలంలో అందించడంలో, సరఫరా చేయడంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తీవ్రంగా విఫలమయ్యారని, వెంటనే ఆయన తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం టేకులపల్లిలో మండల అధ్యక్షుడు బానోతు కిషన్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సురేష్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మండలాల్లో రైతులు యూరియా అందక తీవ్రమైన కష్టాలు ఎదుర్కొంటున్నారని, సకాలంలో యూరియా అందక రైతులు తీవ్ర ఆవేదనకు గురి అవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఒక్క యూరియా బస్తా కోసం తెల్లవారుజామున ఎరువుల దుకాణాల ముందు గంటలకొద్దీ క్యూ కట్టి నిలబడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన పంట కాస్త యూరియా లేక నష్టపోయే పరిస్థితి దాపురించిందని, రైతులు ఆవేదన చెందుతున్నారని ఆయన అన్నారు. రైతులు ఈ తీరుగా ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం మాత్రం ఏమాత్రం పట్టించుకోకుండా తీవ్రమైన నిర్లక్ష్యాన్ని, నిర్లిప్తతను ప్రదర్శిస్తున్నదని సురేష్ తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రభుత్వం, మంత్రి తుమ్మల వెంటనే యూరియాను రైతులకు అందే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకుంటే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు. ఒక్క భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా తాము ప్రభుత్వాన్ని ఎండగట్టి రైతుల పక్షాన వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లావుడియా వెంకటేష్, బానోతు నాగరాజు, బాదావత్ సురేష్, జరుపుల లాలు, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను వెంటనే అప్పగించాలి





**ఖమ్మం, నవభూమి ఆగస్టు 30:** ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.02 ఎకరాల ఇళ్ల స్థలాలను ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు అప్పగించాలని, క్యాబినెట్ ఆమోదం పొంది, జీవో జారీ చేసి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇంతవరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించలేకపోవడం బాధాకరమని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మంలోని ఎస్ ఆర్ గార్డెన్ సమీపంలోని ఎన్ఎస్ పి కాల్వకట్టపై జర్నలిస్టులకు 23.02 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల ఆస్థలంలోని కొంత భాగంలో అధికారులు ఫెన్సింగ్ చేసి మొక్కలను నాటారు. కొందరు అక్రమార్కులు గుట్టు చప్పుడు కాకుండా విలువైన గ్రావెల్స్ ను తరలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జర్నలిస్టుల బృందం శనివారం జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలను పరిశీలించారు. అనేక అడ్డంకులు సృష్టిస్తూ జర్నలిస్టుల స్థలాలను సైతం ఇతరులకు కట్టబెట్టే వ్యవహారాన్ని తక్షణమే విరమించుకోవాలని, కాలయాపన చేయకుండా స్థానిక సంస్థలు ఎన్నికల కంటే ముందే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలను అప్పగించాలని రమేష్ బాబు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి జర్నలిస్టులు అంతా ఐక్యంగా కలిసి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సాక్షి సబ్ ఎడిటర్ అచ్చిరెడ్డి, నమస్తే తెలంగాణ సబ్ ఎడిటర్లు సముద్రాల శ్రీధర్, ఎస్ కే జానీ, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, జర్నలిస్టు నేతలు పి. పానకాలరావు, ఉల్లోజు రమేష్, వెంకటరెడ్డి, ఐ న్యూస్ బ్యూరో కే .నాగేశ్వరరావు, మోహన్, గోవింద్, అప్పారావు, ఎస్ డి యాదగిరి, రోజా, ప్రైమ్ 9 సాయి, పులి శ్రీను, పెంటి వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు రూ.20 వేలు బోనస్ ఇవ్వాలి

- సెప్టెంబర్ 12 ఛలో ప్రజా భవన్‌కు వేలాదిగా కదిలి రావాలి
- జేఏసీ నాయకుల పిలుపు



**కొత్తగూడెం ఆగస్టు 30 నవభూమి ప్రతినిధి:** సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 36 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం చెలగాట మాడుతున్నాయని వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని, వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12న చలో ప్రజా భవన్ కు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారూ. జేఏసీ నాయకులు యాకూబ్ షావలి, మల్లెల రామనాథం, భూక్య రమేష్, కందగట్ల సురేందర్, రవి మాట్లాడారు. శనివారం ఉదయం నుండి సాయంత్ర వరకు సింగరేణి ఏరియా, కార్పోరేట్ పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంటాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి లాభాల్లో ఉందని ప్రకటించిన సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణి అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న కాంట్రాక్టు కార్మికులకి ఈ లాభాల బోనస్ లో ప్రతి కార్మికుడికి 20,000 చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22 ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కనీస వేతనాల అమలు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బుట్ట దాఖలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పట్టనట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న శ్రమ వల్లనే సింగరేణి సంస్థ రక్షించబడుతుందని అభివృద్ధి బాటలో నడుస్తుందని పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఉండమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు గూగులోత్ సక్రాం, బంగి, రాణి, పద్మ, విజయ్ , గిరిబాబు తదితరులు పాల్గొన్నారు

# ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలపాలి



**గార్ల, నవభూమి, ఆగస్టు 30:** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు అవుతున్న తరుణంలో గ్రామ పంచాయతీల్లో విడుదల చేసిన ఓటరు జాబితా లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మంగమ్మ వివిధ రాజకీయ పార్టీల నాయకులను కోరారు. గార్ల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రచురణ లో అభ్యంతరాలు ఉంటే సూచించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా సాగేందుకు రాజకీయ పక్షాలు సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల మండలం లోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల భర్తీకై దరఖాస్తుల ఆహ్వానం

**గార్ల, నవభూమి, ఆగస్టు 30:** గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల భర్తీకై నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి. రాజు శనివారం తెలిపారు. వాణిజ్య శాస్త్రంతో పాటు రసాయన, భౌతిక, గణిత, వృక్ష శాస్త్రాలను బోధించేందుకు అర్హులైన నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సంబంధిత సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి కనీసం 55 శాతం మార్కులు పొంది ఉండాలని, నెట్, ఎస్ ఎల్ ఈ టి, ఎస్ ఈ టి, పి హెచ్ డి పూర్తి చేసి అభ్యర్థులు పూర్తి బయోడేటా తో సెప్టెంబర్ ఒకటవ తేదీ సాయంత్రం వరకు కళాశాలలో అందించాలని కోరారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం 2 వ తేదీన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# ఓటర్ జాబితాలో అభ్యంతరాలపై అఖిలపక్ష నాయకులతో సమావేశం



**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు30** :త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితాపై అఖిలపక్ష నాయకులతో ఎంపీడీవో సురేందర్ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన ఓటర్ జాబితాను ప్రదర్శించినట్లు తెలిపారు.దీనిపై అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులకు మరియు ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదుచేయవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ గంధం శ్రీలక్ష్మి,మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,నాయకులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,యన్నం శ్రీనివాసరెడ్డి,మద్దాల ప్రభాకర్ రావు, దివ్వెల వీరయ్య,కొమ్మినేని కృష్ణారావు, గోసు రామారావు,శ్రీకాంత్ రెడ్డి,పంబి సాంబశివరావు,అనుమోలు కృష్ణారావు, మూల్పూరి శ్రీనివాసరావు,శీలం శ్రీనివాస రెడ్డి,కత్తి రవి,శీలం వెంకటరామిరెడ్డి, యరమల కృష్ణారెడ్డి,కంచర్ల వెంకట నరసయ్య,షేక్ ఇస్మాయిల్, తిరుపతిరావు తదితర నాయకులు హాజరయ్యారు.

# మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

■ పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్



**పాల్వంచ ఆగస్టు 30 నవభూమి ప్రతినిది:** సామాజిక భాద్యత తో ప్రతి ఒక్కరం ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని స్థానిక డిఎస్పి సతీష్ కుమార్ అన్నారు. శనివారం పాల్వంచ మండలం గుడిపాడు గ్రామం లోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొని గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులతో కలిసి మొక్క నాటి పర్యావరణ గురించి ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క వృక్షము మనకు ప్రాణవాయువు అందిస్తాయని, ఆరోగ్యంగా సరిపడా ఫలాలను అందిస్తాయని, మనం ఆరోగ్యంగా ఉన్నామంటే ఆనాటి పూర్వికులు నాటిన మొక్కలు వృక్షాలుగా మారి స్వచ్ఛమైన సహస సిద్ధమైన వాతావరణం జీవరాశికి ఉపయోగకరమైన విధంగా ఉంటున్నాయన్నారు. నేడు మనం నాటిన మొక్కలే రేపటి భావి తరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ తో పాటు ఫలాలని ఆరోగ్యాని అందిస్తాయని, పర్యావరణ పరిరక్షణ సహజ పర్యావరణాన్ని రక్షించడానికి కాలుష్యం నిషేధించడానికి పర్యావరణ సమతుల్యత కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని డీఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసి రాష్ట్ర నాయకులు సోయం సత్యనారాయణ, అరేం ప్రశాంత్, తాటి శేషు, కొండ్రు శ్రీరాములు, కోరేం రమేష్, సోయం హరికృష్ణ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్స బాబురావు, శ్రీదేవి, సోడే మధు, వంశీ, సందీప్, సంపత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శేషజీవితాన్ని ఆనందంగా గడపాలి

■ ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం ఆగస్టు 30 నవభూమి ప్రతినిధి:** పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు ఎస్ఐలు,ఇద్దరు ఏఎస్సైలు ఒక హెడ్ కానిస్టేబుల్ ను శనివారం ఎస్పీ రోహిత్ రాజా హేమచంద్రాపురం పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కొత్తగూడెం టూ టౌన్ లో ఎస్సై ఖాజా మక్సుద్ అలీ ఖాన్,అశ్వాపురం ఎస్ఐ కొత్తా నాగేశ్వరరావు, లక్ష్మీదేవిపల్లి ఎస్సై మందపల్లి ప్రసాద్ రావు, జూలూరుపాడు ఏఎస్ఐ కుక్కమళ్ళ కోటేశ్వరరావు, ఇల్లందు ఏఎస్ఐ చిన్నధనపాల్ రవి, ములకలపల్లి హెడ్ కానిస్టేబుల్ కన్నిడి వెంకటేశ్వర్లు. పదవీ విరమణ పొందిన ఈ ఆరుగురు ని ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా సత్కరించారు. అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. సుమారు 40 ఏళ్ల పైన పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం, యోగా, వంటి వాటిని అనుసరిస్తూ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఆరుగురు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఓ మంజ్యా నాయక్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణా రెడ్డి, ఎంటిఓ సుధాకర్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో పచ్చదనం పరిశుభ్రత ను పెంపొందించండి

■ యస్ హెచ్ వి ఆర్ రేటింగ్ లో గెలుపొందిండి

■ ఎంఈఓ బానోత్ జుంకీలాల్




**జూలూరుపాడు, ఆగస్ట్ 30 (నవ భూమి ప్రతినిధి):**-మండలం పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు (యస్ హెచ్ వి ఆర్)స్వచ్ఛ ఏవం హరిత్ విద్యాలయ రేటింగ్ కార్యక్రమం పై శని వారం మండల కేంద్రంలో గల కేజిబివి విద్యాలయం నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి పాఠశాలను పరి శుభ్రత, పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం ప్రధాన ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యక్రమం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం, వ్యర్థాలను వర్గీకరించి తడి,పొడి చెత్త గా వేరుచేసి చెత్త బుట్టల ద్వారా వేరు చేయడం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేయాలని సూచించారు.విద్యార్థులు పచ్చదనం వైపు అడుగేయడం పర్యావరణ పరిరక్షణ, సమాజ మార్పుకు సంకేతమని అన్నారు.



యస్ హెచ్ వి ఆర్ యాప్ ద్వారా ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల యొక్క పరిశుభ్రత,పచ్చదనం పెంపొందించటానికి గల 60 రకాల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ వాటికి సంబంధించిన నోట్ క్యాంప్ ఛాయ చిత్రాలను యాప్ లో అప్ లోడ్ చేయాలని సూచించారు. దీని ద్వారా మండల పాఠశాలలు జిల్లా,రాష్ట్ర స్థాయిలో జరిగే స్వచ్ఛత పోటీలలో పాఠశాల రేటింగ్ లో ముందు వరుసలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీనరసయ్య,సంజీవ రావు,మీరా సాహెబ్ వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,రిసోర్స్ పర్సన్ దేవేందర్ పాల్గొన్నారు.

# కెటిపిఎస్ క్రెడిట్ సొసైటీ ఎన్నికలకు టిఆర్వికెఎస్ పోటీ

## ఐదుగురు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు

**పాల్వంచ ఆగష్టు 30 నవభూమి ప్రతినిది:** శనివారం టిఆర్వికెఎస్ యూనియన్ తరుపున కేటీపీఎస్, బిటిపిఎస్, వైటిపిఎస్ క్రెడిట్ సొసైటీ కి వివిధ కేటగిరీలలో పోటీ చేస్తున్న ఐదుగురు అభ్యర్థులు మధ్యాహ్నం కేటీపీఎస్ లోని సొసైటీ కార్యాలయంలో నామినేషన్ అందచేసినట్లు ఆ యూనియన్ నాయకుడు చారుగుండ్ల రమేష్ తెలిపారు. శనివారం అయన మాట్లాడుతూ జనరల్ కేటగిరి, బుద్దార్తి మహేందర్, ధర్మరాజుల నాగేశ్వరరావు, నారం దాసు వెంకటేశ్వర్లు అనే ముగ్గురు నామినేషన్ అందచేసినట్లు తెలిపారు. అదే విదంగా ఎస్సి విభాగం నుండి రాసూరి శ్రీనివాస్, బీసీ విభాగం, తోట అనిల్ కుమార్, నామినేషన్లు వేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ అసోసియేషన్ నాయకులు, టిఆర్వికెఎస్ రాష్ట్ర నాయకులు, జెన్కో నాయకులు కేటీపీఎస్ 5, 6, కేటీపీఎస్ 7వ దశ, బి టి పి ఎస్, వై టి పి ఎస్ రీజియన్స్ నాయకులు బ్రాంచ్ నాయకులు, సంఘ సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రేగా



**జూలూరుపాడు,ఆగస్ట్ 30 (నవభూమి ప్రతినిధి)** మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఇల్లంగి తిరుపతి కుమారుని వివాహ వేడుక శనివారం యల్లంకి గార్డెన్స్ జరిగింది.ఈ వేడుకకు భద్రాద్రి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే మాజీ విప్ రేగా కాంతారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. ఆయన తో పాటు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, వైరా నియోజక వర్గ ముఖ్య నాయకులు లకావత్ గిరిబాబు,మాజీ జెడ్పీటీసీ భూక్యా కళావతి,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు యల్లంకి సత్యనారాయణ,పోల్ దాస్ కృష్ణమూర్తి, సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి,భూక్యా సేవా,తాళ్లూరి రామారావు,పదిమల రాంబాబు, రామకృష్ణ,పోతురాజు కృష్ణ,మాజీ వైస్ ఎంపీపీ కొండెం సీతాకుమారి,చందర్,బిక్కు తదితరులు నాయకులు పాల్గొన్నారు.రం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అఖిల పక్ష రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు పై ఇతర అంశాల పై చర్చించారు. రాజకీయ పార్టీల నుంచి ఎట్టి అభ్యంతరములు వ్యక్తం కాలేదని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి తెలిపారు. ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు ఎం పి ఓ తులసిరాం ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిసిసి అధ్యక్షులు కెఎం ప్రతాప్

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు30:(నవభూమి ప్రతినిధి)**శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని, కుత్బుల్లాపూర్ గ్రామంలో, రాజీవ్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు రాష్ట,కె.యం.ప్రతాప్ విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రతాప్మాట్లాడుతూ, శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,ఆయురారోగ్యాలు అష్టై ఐశ్వర్యాలు.కలిగించాలనివేడుకున్నానన్నారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నక్క ప్రకాష్, సత్ గ్యాన్ హై స్కూల్ కరస్పాండెంట్ చింతలమల్లేశం,ఉప్పల భాస్కర్, ఏనుగుల కృష్ణ, ముస్తఫా,నక్క నాగరాజ్, నక్క ఫణీంద్ర, సునీల్, గౌరీష్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాల్వంచలో బిఆర్ఎస్ పార్టీ సమావేశం

**పాల్వంచ ఆగష్టు 30 నవభూమి ప్రతినిది:** బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సెప్టెంబర్ నెల 10 వ తేదిన కొత్తగూడెం నియోజకవర్గం లో పర్యటించనున్న నేపథ్యంలో ఆయన పర్యటనను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కిలారు నాగేశ్వరావు, మంతపురి రాజుగౌడ్, కాంపెల్లి కనకేష్ కోరారు. శనివారం ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పాల్వంచ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ సమావేశం ఆదివారం 31వ తేదిన మధ్యాహ్నం 3 గంటలకు పాల్వంచ భద్రాచలం రోడ్డులోని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్ నందు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాత పాల్వంచలోని కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ బాధ్యులు వనమా వెంకటేశ్వరరావు నివాసంలో సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న నాయకులు మాజీ పాల్వంచ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కిలారు నాగేశ్వరరావు, పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూసల విశ్వనాథం, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ లు మాట్లాడుతూ కేటీఆర్ కొత్తగూడెం నియోజకవర్గ పర్యటన వచ్చేనెల 10 వ తేదీన ఉంటుందని ఈ పర్యటనలో భాగంగా కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కొత్తగూడెం నియోజకవర్గ నాయకులతో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని, ఈ సమావేశాన్ని జయప్రదం చేయడంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ భాధ్యులు వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం పాల్వంచ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పాల్గొంటారని తెలిపారు. ఆదివారం జరగబోయే ఈ



సమావేశానికి పాల్వంచ పట్టణ, మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ సానుభూతిపరులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కిలారు నాగేశ్వరరావు, మంతపురి రాజుగౌడ్, పూసల విశ్వనాథం, కాంపెల్లి కనకేష్ పటేల్, ఎచ్చర్ల రమణమూర్తి నాయుడు, కనకాల బాలకృష్ణ, దాసరి నాగేశ్వరరావు, మడి సరస్వతి, ముగితే గురవయ్య, బట్టు మంజుల, దొడ్డి సురేష్, శీలం సమ్మయ్య గౌడ్, భూక్య చందు నాయక్, కాలేరు సింధు తపస్వి, గుండాల వెంకటనారాయణ, మడి ఈశ్వర్, యన్. వీరభద్రం, ఆర్ వి రమణ, కాలేరు అఖిల్ మహర్షి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయంబర్స్ మెంట్ స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

- విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి
- ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ




**ఎర్రుపాలెం,నవభూమి,ఆగష్టు 30 :** ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ జె కె ఎమ్ కళాశాల నుండి 400 మంది విద్యార్థులతో భారీ ర్యాలీతో తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన చేసి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి విద్యా సమస్యలపై తాసిల్దార్ మన్నె ఉషాశారదకు వినతిపత్రం అంద జేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా పాల్గొన్న ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్,మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ తాము అధికారం లోకి వస్తే తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతామనిచెప్పినకాంగ్రెస్మాట తప్పిందన్నారు.ఆ పార్టీ గద్దెనెక్కి ఇరవై నెలలుదాటినా ఇచ్చినవాగ్దానాల అమలు దిశగా ఎలాంటి చర్య లు తీసుకోలేదు.20 నెలలకాలంలో విద్యా రంగం పూర్తిగా తీవ్ర సంక్షోభంలో కూరుకు పోయింది.కనీసం విద్యాశాఖమంత్రి కూడా లేకపోవటంతో సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నా యని అన్నారు.విద్యా కమిషన్‌ను నియ మించి,తూతూమంత్రంగా సమీక్షలుచేసిన సర్కార్ ప్రకటనలకే పరిమితమైందని, ప్రత్యేక చట్టం తీసుకొచ్చి ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలలో ఫీజులను నియంత్రిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఎల్‌కేజీ విద్యార్థులకు కొన్ని కార్పొరేట్ పాఠశాలలు లక్షలలో ఫీజులువసూలుచేస్తూ విద్యను వ్యాపారం గా మారుస్తున్న కార్పొరేట్ స్కూళ్లు,కాలేజీ లపై చర్యలు చేపట్టకపోగా వారి దోపిడీకి పరోక్షంగా సహకరించడం శోచనీయమ న్నారు.తొలి ఏడాదిలోనే విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని మ్యానిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్ ఆ హామీని నిలబెట్టుకోలేదు. విద్యారంగానికి 7.75 శాతం నిధులను మాత్రమే కేటాయించి బడ్జెట్ పెంచకుండా తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్‌గా ఎలా మారుస్తరని విమర్శించారు.ప్రతి మండలంలో అధు నాతన సౌకర్యాలతోకూడిన ఇంటర్నే షనల్ స్థాయి పాఠశాలలను నెలకొల్పు తామని కూడా హామీ ఇచ్చారని కానీ తొలి ఏడాదిలో కొన్ని నియోజకవర్గాల్లో పాఠశాలల నిర్మాణానికి భూమి పూజ చేసి చేతులు దులుపుకొన్నారని అన్నారు.మండలానికో పాఠశాలను ఏర్పాటుచేస్తామని చెప్పి కొన్నిచోట్ల మాత్రమే ప్రచార ఆర్భాటంతో భూమి పూజలు చేయడం విడ్డూరం అని




అన్నారు.కొడంగల్,మధిర నియోజక వర్గా ల పరిధిలో ఇంటిగ్రేటెడ్ గురుకులాలను పైలట్ ప్రాజెక్టులుగాప్రారంభించి ఆ తరహా లోనే అన్ని మండలాల్లో విద్యాసంస్థలను ఏర్పాటుచేస్తామని పాలకులు చెప్పి ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.పాత గురుకులాలనే ఇంటిగ్రేటెడ్ గురుకులాలు గాపేరుమారుస్తుండటంసిగ్గుచేటన్నారు.రాష్ట్రంలోని 662 గురుకులాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయనివాటికి సొంత భవనాలు నిర్మించకపోగా అద్దె చెల్లించక పోవడంతో కొన్నిచోట్ల యజమానులు తాళాలు వేసిన ఉదంతాలు జరిగాయ న్నారు.స్కాలర్‌షిప్‌లు పెంచుతామని చెప్పి చేయలేదని ప్రైవేట్ కళాశాలలు మూతబడే పరిస్థితికి తీసుకొచ్చారని,ఈ పథకంపై ఆధారపడి 14 లక్షల మంది ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ విద్యార్థులు చదువుతున్నారని 8 వేలకోట్లకు పైగా బకాయిలు పేరుకుపోవడంతో వారి చదువులు అగమ్యగోచరంగా మారాయ న్నారు విద్యాసంస్థల్లో ఉన్న అన్ని ఖాళీ లను భర్తీ చేస్తామన్న హామీ కూడా అట కెక్కిందని విద్యార్థులకుఇస్తామన్న5 లక్షల విద్యా భరోసాకార్డు ప్రస్తావనేలేదని ఉచిత ఇంటర్నెట్,ఫైబర్ నెట్ ఏర్పాటుపై చర్చే జరగడం లేదని మూతబడిన పాఠశాల లను తిరిగి తెరుస్తామని చెప్పి అందుకు భిన్నంగా పాఠశాలలను మూసివేయడం శోచనీయమన్నారు.జీరో స్కూల్ పేరుతో 1,899,పది మందిలోపు విద్యార్థులు న్నారని 4,314 ఇలా మొత్తం 6,213 పాఠశాలలు శాశ్వతంగా మూసివేసే కుట్రలు చేస్తున్నారు.ప్రతి గ్రామంలో ప్రైమరీ పాఠశాల,రెవెన్యూ గ్రామాల్లో అప్పర్ (ప్రైమరీ పాఠశాల,హైస్కూల్, మండలానికో జూనియర్ కళాశాల, నియోజకవర్గానికో డిగ్రీ కళాశాల, జిల్లా కేంద్రాల్లో పీజీ కళాశాలల ఏర్పాటుచేస్తా మన్న వాగ్దానం అమలు చేయలేదన్నారు. ఆంగ్ల మీడియం అమలుచేస్తామన్న హామీ నిరేవంత్‌సర్కార్‌మర్చిపోయిందన్నారు. రాష్ట్రభివృద్ధిలో అత్యంత ప్రాధాన్యం ఉన్న విద్యరంగాన్ని హస్తం సర్కార్ విస్మరించిందన్నారు.ఇదిలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మర్రి సాయికుమార్,ముంగి గోపీచంద్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరాంజనేయులు,ఏలిజల గోపినాథ్,రైతు సంఘంజిల్లానాయకులు దివ్వెలవీరయ్య మండల ఎస్ఎఫ్ఐ నాయకులు ధనుష్, వినయ్,శిరీష,నందిని,మౌనిక,సగ్గుర్తి సంజీవరావు,గమాసు జోగయ్య, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం



**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు 30:** మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలోని వెంకటేశ్వర అన్నదాన సేవసమితి ఆధ్వర్యంలో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు ఎన్టీఆర్ జిల్లా,కంచికచర్ల మండలం,వేములపల్లి గ్రామానికి చెందిన జనిగొర్ల లక్ష్మణరావు-గంగమ్మ దంపతుల వితరణతో అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే ప్రతి రోజూ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్నినిర్వహిస్తామనిసేవా సమితి కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు.అన్న దానం చేయటంవల్ల వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు వారి కుటుంబాలపై వుంటా యని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థల దాత,గౌరవఅధ్యక్షురాలుకొడాలి విజయ లక్ష్మిదేవి,అధ్యక్షులు బొబ్బాకృష్ణప్రసాదు, ఉపాధ్యక్షులు గిరిజాలక్ష్మి,ఈశ్వర్ చంద్ర విద్యసాగర్,సహాయ కార్యదర్శి చింతా కిషోర్,కోశాధికారి వీరమాచనేని వెంకట కృష్ణ,కాకుమాను లీలాకృష్ణ,ఆలయ మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి,సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానం



**ఖమ్మం క్రైం, నవభూమి ఆగస్టు 30:** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో మన్ననలు పొందారని కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు.. - ఎస్డి. ఇబ్రహీం, ఎస్ ఐ సిఎస్,బి ఖమ్మం. - ఎం. వెంకన్న, ఎస్సై వీఆర్ ఖమ్మం. - ఎన్.వెంకట్ రెడ్డి, ఏ ఎస్ ఐ ఖమ్మం(అర్బన్). - ఎం. సంగయ్య, ఏఆర్ ఎస్సై (ఏ ఆర్) - జి.శ్రీనివాసరావు,ఏ ఆర్ ఎస్సై, (ఏ ఆర్). - వి మాధవ రెడ్డి, హెచ్ సి, అర్బన్ పి.స్ ఈ కార్యక్రమంలో ఎస్బి ఏసీపీ మహేష్, %ూా= ాచాజూ% సుశీల్ సింగ్, ఆర్ఐ కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలపై రాజకీయ నేతలతో సమావేశం

**జూలురుపాడు, ఆగస్ట్ 30 (నవభూమి ప్రతినిధి):**-త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గురువారం ఓటర్ల ముసాయిదా జాబితాను పంచాయతి కార్యాలయాలలో ప్రదర్శించారు.శనివారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అఖిల పక్ష రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు పై ఇతర అంశాల పై చర్చించారు. రాజకీయ పార్టీల నుంచి ఎట్టి అభ్యంతరములు వ్యక్తం కాలేదని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి తెలిపారు. ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు ఎం పి ఓ తులసిరాం ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కోనేరు సేవలు చిరస్మరణీయం

### ■ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లగడపాటి రమేష్






**కొత్తగూడెం ఆగస్టు 30 నవభూమి ప్రతినిధి:** మాజీ మంత్రి లయన్స్ ఇంటర్నేషనల్ ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ స్వర్గీయ కోనేరు నాగేశ్వరావు 89వ జయంతి సందర్భంగా శనివారం చుంచుపల్లి మండలం పెనగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్. కోనేరు నాగేశ్వరరావు నిబద్ధత క్రమశిక్షణ గల వ్యక్తి అని మూడుసార్లు ప్రజలకు సేవలు అందించారని లయన్స్ క్లబ్ ఆఫ్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం మారుమూల ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో ఎన్నో వైద్య శిబిరాలు నిర్వహించారని వరద బాధితులకు అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు సమాజంలోని అన్ని వర్గాల సహకారంతో అనేక కార్యక్రమాలు చేపట్టారని లయన్స్ క్లబ్ లో గవర్నర్ స్థాయికి ఎదిగారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత సమాజ అభివృద్ధికి పాటుపడాలన్నారు. వారి జయంతి సందర్భంగా పెనగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాత నరేంద్ర ల రిషి కుమార్ రెండు గ్యాస్ స్టవ్ లను అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్ మెంబర్ మొరిశెట్టి మోహన్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.

## ఆగస్టులో 77 శాతం ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా

### ■ ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్




**మణుగూరు ఆగస్టు 30 నవభూమి ప్రతినిధి:** సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు ఏరియా జిఎం కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ ఆగస్టు నెలలో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉతపత్తి లక్ష్యం 7 లక్షల 58 వేల 500 టన్నులుగా ఉన్నందున 5 లక్షల 58 వేల 755 టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయటం జరిగిందని, ఆగస్టు నెలలో సాధించిన బొగ్గు ఉతపత్తి 77 శాతం. అలాగే ప్రోగ్రెసిటిగాను బొగ్గు ఉతపత్తి 44 లక్షల 18 వేల టన్నుల లక్ష్యానికి 45 లక్షల 32 వేల 786 టన్నులు సాధించడం జరిగిందని అనగా 103 శాతం సాధించడం జరిగిందన్నారు. ఆగస్టు నెలలో మణుగూరు ఏరియా 5 లక్షల 82 వేల 755 ట్నునల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. వరకు 45 లక్షల 19 వేల 605 టన్నులు రవాణా చేయడం జరిగిందన్నారు. కంపెనీ స్థాయిలో ఓవర్ బర్డెన్ 12 లక్షల కిలోమీటర్ల వెలికి తీయాల్సి ఉండగా కేవలం 9 లక్షల మాత్రమే వెలికి తీయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపురం ఏజెంట్ వీరభద్రరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ మణుగూరు ఓసి చంద్రశేఖర్, ఏరియా రక్షణ అధికారి వెంకటరామారావు, ఐడి రాంబాబు, డీజీఎం పర్సనల్ రమేష్, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు

## ముత్యాలకవచ అలంకారంతో స్వామివారు భక్తులకు దర్శనం



**ఎర్రుపాలెం,నవభూమి,ఆగస్టు30 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి,అమ్మవార్లు శనివారం ముత్యాల కవచ అలంకార రూపంతో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధానఅర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ,అర్చకులు రాజీవ్ శర్మ ల ఆధ్వర్యంలో ఘనంగా పంచామృతాలతో సర్వాంగాభిషేకంనిర్వహించి ప్రత్యేక పూజ లు చేశారు.స్వామివారికి అమ్మవార్లకు నిత్యకళ్యాణంలో భాగంగా ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో కంకణాల ధారణ,మాంగల్య ధారణ, తలంబ్రాలు వేడుక,కల్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామివారి,అమ్మవారి ఆలయా లతో పాటుగా వినాయకుని,ఆంజనేయ స్వామి,శివాలయం,అయ్యప్ప స్వామి ఆలయాలను దర్శించుకునితమ మొక్కు లు చెల్లించుకున్నారు.మహిళలు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన సమర్పించారు.ఆలయానికి వచ్చిన భక్తు లకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఈవో కొత్తూరు జగన్ మోహన్ రావు,సూపర్నెంటెడ్ విజయ కుమారి,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,వేద పండితులు విజయ కృష్ణ,సాయి అభిలాష్ శర్మ,ముఖ్య అర్చకులు ఎం వెంకటరమణ, మురళీమోహన్ శర్మ,రామకృష్ణ శాస్త్రి,ఎం రఘురామకృష్ణ శాస్త్రి,ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## స్వస్తితో స్టేట్ నెంబర్స్‌పై ఎదగాలి: కమిషనర్ వెంకటేశ్ నాయక్

**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 30:(నవభూమి ప్రతినిధి)**100 రోజుల కార్యక్రమం లో భాగంగా మహిళా పొదుపు సంఘాలు వారు తయారు చేసిన ఫుడ్, చేతివృత్తుల ప్రొడక్ట్స్, అదేవిధంగా స్ట్రీట్ వెండర్స్ తయారుచేసిన ఫుడ్ ఫెస్టివల్, ను మున్సిపల్ కమిషనర్ ఎం వెంకటేశ్వర్ నాయక్ దుండిగల్ వార్డు నందు ప్రారంభించినారు, మహిళలు స్వశక్తితో పైకి రావాలని వారికి కావలసిన బ్యాంకు లోన్లు మున్సిపల్ ఆఫీస్ నుంచి ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని, అదేవిధంగా స్టేట్ వెండర్స్ కి ప్రభుత్వం అందించే సహాయం తీసుకొని స్వశక్తితో ఎదగాలని, సూచించినారు ఈ కార్యక్రమంలో మెప్మా నుంచి సి ఓ మంజుల, మహిళా రిసోర్స్ పర్సన్ శాంతా, రాణి ,అరుణ ,ఆదిలక్ష్మి, నాగమణి, మౌలాబి, నూర్జత్, ఉమా, మహిళా పొదుపు సంఘాల సభ్యులు స్టేట్ వెండర్స్ పాల్గొన్నారు